విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell:9247819181, 8309605189



TITLE Code TEL TEL12230

మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల | శుక్రవారం 7 జూన్ 2024 | పేజీలు : 4 వెల : రూ.2


## బర్డ్ ఫ్లూతో వ్యక్తి మృతి



మెక్సికో **మన వార్త** : H5N2 అనే బర్డ్ ఫ్లూ వల్ల మెక్సికోలో ఒక వ్యక్తి మరణించాడని ప్రపంచ ఆరోగ్య సంస్థ(డబ్ల్యూహెచ్ఓ) తెలిపింది. ఇప్పటి వరకు మానవునిలో ఈ లక్షణాలు చూడలేదని పేర్కొంది. మెక్సికోలోని పౌల్ట్రీలో H5N2 ఉన్నట్లు గుర్తించామని, అయితే అది మనిషికి ఎలా సోకిందో స్పష్టంగా తెలియదని పేర్కొంది. బర్డ్ ఫ్లూలో అనేక రకాలు ఉన్నాయి. యుఎస్ లోని పాడి ఆవు మందలకు సోకిన H5N1 ముగ్గురు వ్యవసాయ కార్మికులకు సోకడంతో వారిలో స్వల్ప లక్షణాలు గుర్తించాము. H5N2 అనేది అలాంటిది కాదని పేర్కొంది. మెక్సికో నగరంలో ఆసుపత్రిలో చేరిన 59 ఏళ్ల వ్యక్తి జ్వరం, శ్వాస ఆడకపోవడం, విరేచనాలు, వికారం వంటి వాటితో బాధపడుతూ ఏప్రిల్ 24న మరణించాడని డబ్ల్యూహెచ్ఓ తెలిపింది. మెక్సికో ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఈ మరణంపై స్పందిస్తూ వ్యక్తి నుండి వ్యక్తికి బర్డ్ ఫ్లూ వ్యాపించినట్లు ఎటువంటి ఆధారాలు లేవని బుధవారం ఒక ప్రకటనలో పేర్కొంది. మెక్సికోలోని మరణించిన వ్యక్తితో పరిచయం ఉన్న వ్యక్తులను పరీక్షించినప్పటికీ ఇప్పటివరకు మానవ కేసులు కనుగొనబడలేదని డబ్ల్యూహెచ్ఓ తెలిపింది.

## అంతరిక్ష వాసంలో ప్రపంచ రికార్డు



మాస్కో **మన వార్త** : అంతరిక్షంలో ఎక్కువ రోజులు గడిపిన వ్యక్తిగా రష్యా వ్యోమగామి ఒలేగ్ కోనొనెంకో ప్రపంచ రికార్డును నెలకొల్పాడు. గతంలో 878 రోజులు గడిపిన గెన్నాడి పడల్కా రికార్డును ఒలేగ్ అధిగమించాడని రష్యా అంతరిక్ష సంస్థ తెలిపింది. కోనొనెంకో జూన్ 5న అంతరిక్షంలో మొత్తం 1,000 రోజులకు చేరుకుంటారని తెలిపింది. సెప్టెంబర్ చివరి నాటికి అతను 1,110 రోజులను పూర్తి చేస్తాడని అంచనా వేస్తున్నట్లు పేర్కొంది. ”నేను నాకిష్టమైన పనిని చేయడానికి అంతరిక్షంలోకి వెళతాను, రికార్డులు నెలకొల్పడానికి కాదు” అని కొనోనెంకో అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్) నుండి ఒక ఇంటర్వ్యూలో చెప్పారు. అతను భూమి నుండి 263 మైళ్ళు (423 కిమీ) కక్ష్యలో ఉన్నాడు. ”నా విజయాలన్నింటికి నేను గర్వపడుతున్నాను, కానీ అంతరిక్షంలో మానవుడు గడిపిన మొత్తం కాలానికి సంబంధించిన రికార్డు ఇప్పటికీ రష్యన్ వ్యోమగామి చేతిలో ఉన్నందుకు నేను మరింత గర్వపడుతున్నాను.” అని పేర్కొన్నారు.


# రేవంత్ సర్కార్ కు బిగ్ రిలీఫ్...



**మన వార్త** తెలంగాణలో ఎన్నికల కోడ్ ముగియడంతో రాష్ట్ర ప్రభుత్వం పాలనపై మరింత ఫోకస్ పెట్టనుంది. ప్రాధాన్యత అంశాలను ముందుగా గుర్తించి వాటిపై చర్చించనుంది. మార్చి 16 నుంచి ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో ప్రభుత్వం విధానపరమైన నిర్ణయాలను తీసుకునేందుకు ఆటంకంగా మారింది.తాజాగా కోడ్ ముగియడంతో ప్రభుత్వం, మంత్రులు , అధికారులు సమీక్షలతో బిజీ కానున్నారు.దాదాపు మూడు నెలలపాటు కీలకమైన అంశాలపై సమీక్షలు నిర్వహించేందుకు ఆంక్షలు ఉండటంతో సీఎం , మంత్రులు అత్యవరసరమైన అంశాలపై మాత్రమే చర్చించారు. విధాన పరమైన నిర్ణయాలు తీసుకునేందుకు వీలు లేకుండా పోయింది. మంత్రులు, ఎమ్మెల్యేలు ఒకే వేదిక నుంచి నిర్ణయాలు తీసుకోవడంపై ఆంక్షలు ఉండటంతో ముఖ్యమైన అంశాలను ఫోన్ లో చర్చించి నిర్ణయాలు తీసుకున్నారు. తాజాగా ఎన్నికల కోడ్ ముగియడంతో ప్రభుత్వానికి ఉపశమనం లభించినట్లు అయింది. దీంతో ఇప్పుడు పాలనపై రేవంత్ అండ్ టీం ఫుల్ ఫోకస్ పెట్టనుంది.స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించేందుకు ప్లాన్ చేస్తోన్న ప్రభుత్వం త్వరితగతిన కుల గణన పూర్తి చేయాలని భావిస్తోంది. ఈ విషయంలో ఎలా ముందుకు వెళ్ళాలనే అంశంపై అధికారులతో ప్రభుత్వం చర్చించనుంది. కుల గణన కోసం ఇతర రాష్ట్రాల్లో సర్వే జరిపిన తీరును పరిశీలించి ఇంటింటి సర్వే చేపట్టాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇలా ఆయా శాఖల అధికారులు ప్రాధాన్యత అంశాలను ముఖ్యమంత్రి, మంత్రి టేబుల్ మీదకు తీసుకెళ్ళి ప్రభుత్వం తీసుకోవాల్సిన నిర్ణయాలపై చర్చించనున్నారు.మరోవైపు ఈ నెల చివర్లో లేదా వచ్చే నెల మొదటి వారంలో అసెంబ్లీని సమావేశపరిచి పూర్తిస్థాయి బడ్జెట్ ను ప్రవేశపెట్టాలని ప్రభుత్వం భావిస్తోంది. దీంతో బడ్జెట్ రూపకల్పనపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధికారులతో చర్చించనున్నారు. అదే సమయంలో రాష్ట్రంలో ధాన్యం కొనుగోళ్ళు, రైతు రుణమాఫీలను రేవంత్ మొదటి ప్రాధాన్యత అంశాలుగా గుర్తించి చర్చించనున్నట్లు తెలుస్తోంది.

## అన్నయ్య చిరంజీవికి పాద నమస్కారం చేసిన తమ్ముడు పవన్ కళ్యాణ్

# భావోద్వేగానికి లోనైనా నాగబాబు



**మన వార్త** దశాబ్ద కాలంగా ప్రజాక్షేత్రంలో పోరాడి గెలిచిన తమ్ముడు పవన్ కల్యాణ్ తన అన్నయ్య చిరంజీవికి పాద నమస్కారం చేసి ఆయన ఆశీస్సులు తీసుకున్నారు. తమ్ముడు వస్తున్నాడని తెలిసి సోదరుడికి ఘన స్వాగతం పలికాడు పద్మవిభూషణ్ చిరంజీవి.అల్లంత దూరాన అన్నయ్యను చూడగానే పాదరక్షలు విడిచి అన్నయ్యను సాక్షాత్తూ భగవంతుడి రూపంగా భావిస్తూ ఆయనకు పాద నమస్కారం చేసారు జనసేనాని పవన్ కల్యాణ్.పవన్ గెలుపుతో తెలుగు సినీ పరిశ్రమ పులకించిపోతోందిఏపీలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ జనసేన బీజేపీ కూటమి సాధించిన అఖండ విజయంపై తెలుగు చిత్రపరిశ్రమ పులికించిపోతుంది. చిత్రపరిశ్రమకు చెందిన ప్రతి ఒక్కరూ అభినందనలు తెలుపుతూ, ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. ఇలాంటి ప్రముఖ రచయిత పరుచూరి గోపాలకృష్ణ కూడా చేరిపోయారు. ఆయన పవన్, చంద్రబాబులతో తనకున్న అనుబంధాన్ని ఓ సారి గుర్తు చేసుకున్నారు. ఇదే అంశంపై ఆయన ఓ ప్రకటన చేశారు.“నేను పవన్ కల్యాణ్ సినిమాకు పని చేయలేదు. మేమిద్దరం ఒక్కసారే కలిశాం. పవన్‌కు బిడియం ఎక్కువ. కానీ, ఈ ఎన్నికల్లో భావోద్వేగంతో, విశ్వాసంతో పని చేశాడు. ఏ క్షణం ఆయన కళ్లలోకి చూసినా ‘నేను సాధిస్తున్నా’ అనే ఆత్మ విశ్వాసం కనిపించింది. ఆయన అభిమానులు ఎంత ఎమోషనల్‌గా ఉంటారో నాకు తెలుసు. పవన్ కల్యాణ్‌ను చూసినప్పుడు వాళ్ల అరుపులు వింటే కంఠ నరాలు తెగిపోతాయేమో అనిపిస్తుంది. అంత గొప్ప ఫ్యాన్స్ ఆయన సొంతం.వాళ్లందరినీ ఒప్పించి టీడీపీ, బీజేపీలతో కలవాలని ఆయన నిర్ణయించుకున్నారు. ప్రజలను మెప్పించి విజయం సాధించారు. ఒకవేళ ఆయన కూటమిలో భాగం కాకపోతే ఏమయ్యేదో చెప్పలేకపోయేవాళ్లం. ఆ పరిస్థితి రానివ్వకుండా నిర్ణయాలు తీసుకున్నారు. గెలిచాక కూడా పవన్ ఎంతో వినయంతో ఉన్నారు. ప్రజలకు ఇచ్చిన మాటలను ఎలా నేరవేర్చాలనే ఆలోచనతోనే మాట్లాడారు. ఎవరినీ నిందించలేదు. అలా మాట్లాడడం ఆయన గొప్ప వ్యక్తిత్వానికి నిదర్శనం” అంటూ పవన్‌పై ప్రశంసలు కురిపించారు.ఇకపోతే, ప్రజలు ఒక్కోసారి బయటపడకుండా నిశ్శబ్దంగా విప్లవం చేస్తారు. ఈ ఎన్నికల్లో అదే జరిగింది. ప్రజలు కోరుకున్నవిధంగా రాజకీయ నాయకులు ఉండకపోతే నిశ్శబ్ద విప్లవాలు జరుగుతాయని నిరూపించారు. నాకు చంద్రబాబుతో మంచి అనుబంధం ఉంది. ఆయన గవర్నమెంట్‌లో గతంలో నేను పని చేశాను. పోరాటశక్తికి వయసుతో సంబంధం లేదని నిరూపించారు. ఆయన అరెస్టు చాలా బాధాకరమైన విషయం. దాన్ని కూడా ధైర్యంగా ఎదుర్కొన్నారు. ఎన్నికల ముందు జోరుగా ప్రచారం చేశారు. ఆ సమయంలో ఆయన ఆరోగ్యం ఏమవుతుందోనని భయపడ్డాను. ప్రజలను మెప్పించారు. మంచి విజయాన్ని సొంతం చేసుకున్నారు అంటూ తెదేపా అధినేత చంద్రబాబును పరుచూరి గోపాలకృష్ణ అభినందించారు.


మన వార్త ప్రజాగళానికి అక్షర రూపం MANA VAARTHA

epaper

చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి

http://manavaartha.net

MANA VAARTHA


# చర్చలు జరుపుతున్నాం..

## భారత రాజకీయాల్లో ఏమైనా జరగొచ్చు



న్యూఢిల్లీ : పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ నిరాశాజనక ఫలితాలు నమోదు చేయడంపై కర్ణాటక డిప్యుటీ సీఎం, కాంగ్రెస్ నేత డీకే శివకుమార్ కీలక వ్యాఖ్యలు చేశారు. ”తమ నేతలు సమావేశాలు నిర్వహిస్తున్నారు, భారత రాజకీయాల్లో ఏమైనా జరగొచ్చు” అని అన్నారు. మంగళవారం మీడియా సమావేశంలో శివకుమార్ పలు అంశాలపై మాట్లాడారు. ”బీజేపీ తనంతట తానుగా మెజారిటీ సాధించడంలో విఫలమైంది. ప్రజలు ఇచ్చిన తీర్పును వారు అంగీకరించాలి. మహారాష్ట్రలో పార్టీలను చీల్చే రాజకీయాలను ప్రజలు తిరస్కరించారు. భావోద్వేగ రాజకీయాలను తిప్పికొట్టారు. 400 సీట్లను సాధిస్తామన్న బీజేపీ చాలా వెనకబడింది. మోడీ పాప్యులారిటీ హిందీ బెల్ట్ లో కూడా తగ్గిందని ఈ ఫలితాలు రుజువు చేస్తున్నాయి. తనకు మెజారిటీ రాలేదన్న విషయాన్ని బీజేపీ అంగీకరించాలి. గత ఎన్నికల్లో 303 సీట్లు గెలుచుకున్న పార్టీ ఈసారి 240 సీట్లకే పరిమితమైంది, ఇక బీజేపీకి ఇతర పార్టీలపై ఆధారపడక తప్పదు” ”కాంగ్రెస్ పార్టీ 100 మార్కును సమీపించింది. మా పార్టీపై ప్రజలకు విశ్వాసముంది. రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర, మల్లికార్జున్ ఖర్గే నిరంతర శ్రమ కారణంగా కాంగ్రెస్ పునరుత్తేజితమైంది. ప్రియాంక గాంధీ పాత్ర కూడా కీలకమే. కర్ణాటక ప్రజల మాకు పలు సీట్లల్లో విజయం చేకూర్చారు. మా సీట్ల సంఖ్య 1 నుంచి 9కి చేరింది. అయితే, మేము 14 సీట్లు వస్తాయని భావించాము” అని అన్నారు. ప్రజాకర్షక గ్యారెంటీ పథకాలు ఆశించిన ఫలితం ఇవ్వలేదా అన్న ప్రశ్నకు ఆయన స్పందిస్తూ కిట్టూర్ కర్ణాటక, బెంగళూరులో ఆశించిన ఫలితాలు రాలేదన్నారు. ”ఓల్డ్ మైసూరు పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ అసెంబ్లీ ఫలితాలతో పోలిస్తే వెనకబడింది. కానీ సుదీర్ఘకాలంగా అక్కడ ఇదే ట్రెండ్ కనిపిస్తోంది. ఎస్ఎమ్ కష్ణ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడూ ఇదే తీరు కనిపించింది. చూస్తుంటే.. కర్ణాటకలో రాజకీయాల తీరు ఇలాగే ఉంటుందని అనిపిస్తోంది” అని డీకే శివకుమార్ అన్నారు.

# ఎగ్జిట్ పోల్స్ తో లక్షల కోట్ల స్టాక్ మార్కెట్ల స్కాం.. కాంగ్రెస్ ఆరోపణలు..



**మన వార్త** సార్వత్రిక ఎన్నికల సమరం ఇలా ముగిసిందో లేదో బీజేపీపై కాంగ్రెస్ దూకుడు పెంచింది. బీజేపీ అగ్రనేతలు నరేంద్ర మోదీ, అమిత్ షాపై కాంగ్రెస్ పార్టీ సంచలన ఆరోపణలు చేస్తోంది.ఎన్నికల ఫలితాలు రాకముందే బీజేపీ ఎగ్జిట్ పోల్‌ను చూపిస్తూ ఏకపక్ష విజయాన్ని అందుకుంటామని కుట్ర చేసిందని రాహుల్ గాంధీ ఆరోపించారు. ప్రధానమంత్రి, ఆయన కోసం పనిచేస్తున్న ఎగ్జిట్ పోల్‌స్టర్లు, స్నేహపూర్వక మీడియాతో కలిసి భారత్‌లోనే అతిపెద్ద ‘స్టాక్ మార్కెట్ స్కామ్’ చేసేందుకు కుట్ర పన్నారని కాంగ్రెస్ నేత అన్నారు. ఈ కుట్ర వల్ల 5 కోట్ల చిన్న పెట్టుబడిదారుల కుటుంబాలకు చెందిన 30 లక్షల కోట్ల రూపాయల నష్టం వాటిల్లిందని రాహుల్ గాంధీ అన్నారు. రాహుల్ గాంధీ ఎన్నికల ఓటమిని భరించలేకపోయారని, అందుకే ‘స్టాక్ మార్కెట్ స్కాం’ అంటూ ఆరోపణలకు తెగబగ్గారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నరేంద్ర మోడీ తన 10 సంవత్సరాల్లో ఎన్నో విజయాలను సాధించారని గుర్తు చేశారు. తద్వార భారత్ లోకి ఎన్నో వేల కోట్ల పెట్టుబడులు వచ్చాయనీ, ఈ రోజు ప్రపంచ దేశాలు భారత్ వైపు చూడటానికి కారణమిదేననీ, దేశ ప్రజలకు మోడీపై విశ్వాసం ఉందని అన్నారు. నేడు భారతదేశం ప్రపంచంలో 5వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిందనీ, నేడు ప్రపంచం మొత్తం భారత్‌ను అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా అంగీకరిస్తోందని తెలియజేశారు. నరేంద్ర మోడీ తన మూడో టర్మ్‌లో భారత్ ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుందని, మోదీ దేశానికి హామీ ఇచ్చారని గుర్తు చేశారు. మోదీ మూడోసారి అధికారంలోకి రావడంతో రాహుల్ గాంధీ తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. అందుకే.. ఆయన (రాహుల్ గాంధీ) తన ప్రకటనలతో విదేశీ, స్వదేశీ పెట్టుబడిదారులను గందరగోళపరిచే ప్రయత్నం చేస్తున్నారు. 2లో

## భూ కబ్జాలకు పాల్పడుతు అక్రమ లేఔట్లు సృష్టించి మోసాలకు పాల్పడితే చర్యలు తప్పవు...



–వేములవాడ పట్టణ సి.ఐ వీరప్రసాద్.

వేములవాడ జూన్ 06 ( మన వార్త ప్రతినిధి)

భూ కబ్జాలు చేస్తూ అక్రమ లేఔట్లు సృష్టించి అమ్మడం,అనుమతి లేకుండా ప్లాట్స్ చేసి అమ్మడం వంటి మోసాలకు పాల్పడుతున్న సిరిగిరి రమేష్ పై గురువారం రోజున కేసు నమోదు రిమాండ్ కి తరలించినట్లు వేములవాడ పట్టణ సి.ఐ వీరప్రసాద్ తెలిపారు.ఈ సందర్భంగా సి.ఐ మాట్లాడుతూ వేములవాడ పట్టణం చంద్రగిరి గ్రామ పరిధిలోని తెట్టేకుంట కి చెందిన చెన్నామనేని వెంకటేశ్వర్లు దగ్గర సిరిసిల్ల పట్టణానికి చెందిన సిరిగిరి రమేష్ అనే వ్యక్తి సమారు రెండు ఎకరాల భూమి కొనుగోలు చేసి అతని వృద్ధాప్యన్ని ఆసరాగా తీసుకొని అసలు ఉనికిలో లేని ప్లాట్లను సృష్టించడమే కాకుండా చెన్నామనేని వెంకటేశ్వర్లు పక్కన ఉన్న చెన్నామనేని జగన్మోహన్ భూమిలోకి అక్రమంగా చొరబడి రోడ్డుగా ఉన్న భూమిని లేఔట్ చేసి అమ్మడం, పర్మిషన్ లేకుండా ప్లాట్స్ చేసి అమాయక ప్రజలకు అమ్మి మోసపురితాముగా రిజిస్ట్రేషన్ చేస్తున్నాడనే పిర్యాదుల మేరకు సిరిగిరి రమేష్ పై వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి ఈ రోజు రిమాండ్ కి తరలించినట్లు పట్టణ సి.ఐ తెలిపారు.ప్రజలకు విజ్ఞప్తి సిరిగిరి రమేష్ చేతిలో మోసపోయిన బాధితులు ఎవరైనా ఉంటే సబంధిత పోలీస్ స్టేషన్ల లో పిర్యాదు చేయాలని పట్టణ సి.ఐ వీరప్రసాద్ తెలిపారు.

# ప్రారంభమైన బడిబాట..



జమ్మికుంట, జూన్ 06( మన వార్త ప్రతినిధి):

రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం కోసం బడిడు పిల్లలకు మెరుగైన విద్యను అందించాలని లక్ష్యంతో సర్కారు ప్రతీ సంవత్సరం ఆచార్య జయశంకర్ బడి బాట కార్యక్రమం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తుంది.అందులో భాగంగా బడిబాట కార్యక్రమం జూన్ 06 గురువారం నుండి ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో భాగంగా జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆకుల సదానందం పాఠశాలలో ఉపాధ్యాయులకు,అంగన్వాడీ టీచర్లకు అవగాహన కల్పించారు.అనంతరం ర్యాలీగా బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు.విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు, బోధిస్తున్న నాణ్యమైన విద్యను గురించి ఇంటింటికి వెళ్లి వివరించారు.పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. ఈ సందర్భంగా సదానందం మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలలో నాణ్యమైన విద్యతో పాటు ఉచితంగా పుస్తకాలు,దుస్తులు,మధ్యాన్న భోజనం,అటకు ఆడుకోవడానికి క్రీడా పరికరాలు అన్నివసతులు విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిందని తెలిపారు. లక్షల ఫీజులు వెచ్చించి కార్పొరేట్ పాఠశాలలో చదివించడం కన్నా అన్ని సౌకర్యాలు కలిగిన ప్రభుత్వ పాఠశాలలో బడిడు పిల్లలను చేర్పించి పిల్లల భవిష్యత్తుకు బాటలు వేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,సిబ్బంది పాల్గొన్నారు.

# బిజెపి దిమ్మతిరిగే కౌంటర్...

**మన వార్త రాహుల్ వ్యాఖ్యలను తిప్పికొట్టిన బీజేపీ**...రాహుల్ గాంధీ ఆరోపణలను బీజేపీ తోసిపుచ్చింది. నిజం ఏమిటంటే.. మే 31, 2024 (ముగింపు) నుండి జూన్ 6, 2024 (ముగింపు) వరకు బిఎస్ఇ సెన్సెక్స్ 1149.96 పాయింట్లు పెరిగిందని, ఇది 1.55% జంప్ అని పేర్కొంది. కాబట్టి పెట్టుబడిదారులు గత 4 రోజుల్లో మార్కెట్ నుండి దాదాపు రూ. 7.5 ట్రిలియన్లు సంపాదించారు. నిజానికి సెన్సెక్స్ గత 5 ఏళ్లలో దాదాపు రెట్టింపు (89.5% పెరిగింది). సెన్సెక్స్ 2019లో 39000 నుంచి 2024లో 75000కి పెరిగింది. సుమారు 14%చేరింది.ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలోని ఎన్‌డీఏ మూడో టర్మ్‌ను స్టాక్ మార్కెట్ జరుపుకోవడంతో గత రెండు సెషన్లలో (జూన్ 5, 6) బెంచ్‌మార్క్ సెన్సెక్స్ 2,995 పాయింట్లు కోలుకుంది.మంగళవారం నుంచి 937 పాయింట్లు పెరిగింది. జూన్ 4న 72,079 వద్ద ముగిసిన సెన్సెక్స్ గురువారం 75,074 వద్ద ముగిసింది. మంగళవారం 21,884 వద్ద ముగిసిన నిఫ్టీ నేడు 22,821 వద్ద ముగిసింది. రెండు సెషన్లలో సెన్సెక్స్ 3,000 పాయింట్లు పెరగడంతో ఇన్వెస్టర్లు రూ.21 లక్షల కోట్లు వెనక్కి తీసుకున్నారు.స్టాక్ మార్కెట్ లో లావాదేవీలు జరిగినప్పుడు లాభాలు,నష్టాలు సంభవిస్తాయి.లేకుంటే అది సంపద సృష్టి ప్రయత్నాలకు సంబంధించినది. రాహుల్ గాంధీ ఇలాంటి ప్రకటనలు చేయడం ద్వారా మార్కెట్‌లో ఎఫ్‌ఐఐ ప్రవాహం ఆగిపోవాలని, రిటైల్ ఇన్వెస్టర్లు సంపద సృష్టించే ప్రయత్నాలు ఆపాలని కోరుతున్నారు. కార్పొరేట్లకు వ్యతిరేకంగా ఉండే వారు ఇప్పుడు రిటైల్ ఇన్వెస్టర్ల కలలను నాశనం చేసేందుకు ప్లాన్ చేస్తున్నారని బీజేపీ ఆగ్రహం చేసింది.

## ప్రైవేట్ ఆస్పత్రి పై బాధితుడి ఫిర్యాదును పట్టించుకోని వైనం



ఫైల్ ఫోటో

జమ్మికుంట పట్టణానికి చెందిన మమత ఆసుపత్రి నిర్లక్ష్యంపై బాధితుడు ఫిర్యాదు చేసి సుమారు 2 నెలలు గడుస్తున్నా జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి పట్టించుకోవడం లేదు. ఆధారాలతో సహా హాస్పిటల్ లో జరిగిన తప్పిదంపై బాధితుడు ఏప్రిల్ 25న కంప్లయింట్ చేశారు. థైరాయిడ్ టెస్ట్ కోసం రక్త నమూనాలను ఇచ్చినప్పటికీ నిర్లక్ష్య వైఖరితో వ్యవహరించి.. శాంపిల్ మిస్ చేసి మళ్లీ బ్లడ్ ఇవ్వండి అంటూ మమత ఆసుపత్రి సిబ్బంది ఇష్టారాజ్యంగా వ్యవహరించారు. ఈ ఘటన పై పట్టణానికి చెందిన బాధితురాలు భర్త రచ్చ రవి కృష్ణ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆస్పత్రి పై తగు చర్యలు తీసుకోవాలని కోరారు. చర్యలకు హామీ ఇచ్చినట్లే ఇచ్చి ఉదాసిన వైఖరితో డిఎంహెచ్వో వ్యవహరిస్తున్నట్టు బాధితుడు తెలిపారు. ఆస్పత్రిలో జరిగిన తప్పిదం వల్ల బాధితురాలు మరింత అనారోగ్యం పాలయింది. ఈ విషయమై జిల్లా కేంద్రానికి నాలుగు సార్లు నేరుగా వెళ్ళగా, చర్యలు తీసుకుంటామని దాటవేస్తూ వచ్చారు.హౌ పలుమార్లు జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారిని ఫోన్ లోహా సంప్రదించగా అందుబాటులోకి రావడం లేదు. దీంతో సదరు అధికారి ప్రైవేట్ ఆస్పత్రులతో కుమ్మకయ్యారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. న్యాయం కోసం బాధ్యుడు పలుమార్లు జిల్లా కేంద్రానికి వెళ్లి వచ్చిన ఉన్నతాధికారులు పట్టించుకోక వడంపై బాధితుడు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సదరు అధికారిపై సైతం రాష్ట్ర రాజధానిలో ఫిర్యాదు చేసేందుకు సిద్ధమవుతున్నట్టు స్పష్టం చేశారు.

## కిడ్నప్ కేసులో నలుగురు వ్యక్తుల రిమాండ్



వేములవాడ జూన్ 06 ( మన వార్త ప్రతినిధి)


వేములవాడ రూరల్ మండలం ఫాజుల్ నగర్ గ్రామం లో తేదీ 04-06-2024 రోజున చింతకుంట ప్రవీణ్ అనే వ్యక్తి ని అపహరణ చేసినందుకు నలుగురు వ్యక్తులను ఈ రోజు రిమాండ్ కి తరలించినట్టు రూరల్ ఎస్ ఐ మారుతీ తెలిపారు. వివరాలు అనుపురం గ్రామానికి చెందిన చింతకుంట ప్రవీణ్ అనే వ్యక్తి తన భార్య కళ్యాణి ఇంటికి వట్టెంల కి వెళ్లగా అక్కడ తన భార్య లేకపోవడం తో తన భార్య బంధువు అయిన ఫాజుల్ నగర్ గ్రామానికి చెందిన గండి రాజు ఇంటివద్దకు వెళ్లగా గండి రాజు, ఆకుల రాకేష్, కనకట్ల శ్రీనివాస్, మద్దివేణి సాయి కుమార్ అనే నలుగురు వ్యక్తులు కలిసి ప్రవీణ్ ని కిడ్నాప్ చేసి కొట్టినారు అని ప్రవీణ్ తండ్రి కిషన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నిందితులు అయిన నలుగురు వ్యక్తుల ను రిమాండ్ కి తరలించటం జరిగింది అని ఎస్ ఐ మారుతీ తెలిపారు.

## ప్రతిరోజూ ఒక చెంచా దేశీ నెయ్యి తింటే..



**మన వార్త** ప్రతి ఇంట్లోని పెద్దల నోటి నుండి దేశీ నెయ్యి తినడం గురించి మీరు వినే ఉంటారు. మన ఆరోగ్యానికి మేలు చేసే నెయ్యిలో ఆరోగ్యకరమైన కొవ్వు ఉంటుంది. ఇది శరీరానికి బలాన్ని ఇవ్వడమే కాకుండా, అనేక ప్రయోజనాలను అందించి, వ్యాధుల నుండి కాపాడుతుంది. నెయ్యి తీసుకోవడం వల్ల మీ జీర్ణక్రియ ఆరోగ్యంగా ఉంటుంది. అంతే కాకుండా చర్మానికి మేలు చేస్తుంది. నెయ్యిలో విటమిన్ ఎ, విటమిన్ ఇ, విటమిన్ కె పుష్కలంగా ఉన్నాయి. అందుకే ప్రతి ఒక్కరూ తప్పక తినాలి. ఆహారంలో నెయ్యిని చేర్చుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలేంటో తెలుసుకుందాం. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది: నెయ్యి తీసుకోవడం వల్ల కడుపు ఆరోగ్యంగా ఉంచుతుంది. ఎందుకంటే ఇందులో అవసరమైన పోషకాలు, ప్రోబయోటిక్స్ ఉన్నాయి. ఇవి కడుపులో ఆరోగ్యకరమైన బ్యాక్టీరియాను ప్రోత్సహిస్తాయి. నెయ్యి ఆరోగ్యకరమైన కాలేయం, సమతుల్య హార్మోన్లు, సంతానోత్పత్తికి అవసరమైన విటమిన్లు A, E మూలం.రోగనిరోధక వ్యవస్థను బలపరుస్తుంది: నెయ్యిలో బ్యూట్రిక్ యాసిడ్ పుష్కలంగా ఉంటుంది. ఇది శరీరంలో వ్యాధులతో పోరాడడానికి కణాలను ఉత్పత్తి చేయడంలో సహాయపడుతుంది.మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతుంది: నెయ్యిలో ఆరోగ్యకరమైన కొవ్వు ఉంటుంది. ఇది శరీరంలో మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతుంది. నెయ్యి ఇతర రకాల కొవ్వుల వలె గుండె జబ్బులను కలిగించదు. నెయ్యిలో బ్యూట్రిక్ యాసిడ్ ఉంటుంది. ఇది క్యాన్సర్ నిరోధక భాగం. ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు యాంటీ ఇన్‌ఫ్లమేటరీగా చేస్తాయి.చర్మాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచుతుంది: నెయ్యి కూడా చర్మానికి ఎంతో మేలు చేస్తుంది. ఎందుకంటే ఇది చర్మానికి పోషణనిస్తుంది. హైడ్రేటెడ్‌గా ఉంచుతుంది. నెయ్యిలో ఉండే పోషకాలు చర్మాన్ని బిగుతుగా ఉంచుతాయి. వయస్సు సంకేతాలను తగ్గిస్తాయి. జుట్టు కోసం: ఎందుకంటే నెయ్యిలో జుట్టుకు గ్రేట్ గా సహాయపడే విటమిన్ ఇ ఉంటుంది. ఇది లోపలి నుండి జుట్టును బలపరుస్తుంది. పోషణను అందిస్తుంది. జుట్టు దృఢంగా ఉండేందుకు చాలా మంది నెయ్యిని కూడా జుట్టుకు రాసుకుంటారు. అయితే దీన్ని రోజూ తీసుకుంటే బలమైన జుట్టును పొందవచ్చంటున్నారు నిపుణులు.

## వాడిన నూనెను మళ్లీ మళ్లీ వాడుతున్నారా?



**మన వార్త** సాధారణంగా మనం వంట చేసేటప్పుడు గానీ, బజ్జీలు, పూరీలు, ఇతర వాడియాలు గోలించిన తర్వాత కొంత ఆయిల్ మిగిలిపోతుంటుంది. ఆ ఆయిల్‌ను చాలా మంది మరో వంటల్లోగానే, ఇతర వాటిల్లో ఉపయోగిస్తుంటారు. మిగిలిపోయిన నూనె పూర్తిగా అయిపోయే వరకు మనం వాడటం తరచుగా జరుగుతుంది. కానీ అది మీకు హానికరం. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ ఇటీవల విడుదల చేసిన మార్గదర్శకాలలో కూరగాయల నూనె లేదా ఏదైనా రకమైన నూనెను 'పదే పదే వేడి చేయడం' పట్ల జాగ్రత్త వహించాలని సూచించింది. కూరగాయల నూనెలను పదేపదే వేడి చేయడం వల్ల గుండె జబ్బులు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల ప్రమాదాన్ని పెంచే విషపూరిత సమ్మేళనాలు ఉత్పత్తి అవుతాయని వైద్య పరిశోధనా సంస్థ తెలిపింది. మునుపటి అధ్యయనాలు కూడా వంట నూనెను మళ్లీ వేడి చేయడం వల్ల టాక్సిన్స్ విడుదల అవుతాయని తెలిపాయి.

# షుగర్ పేషెంట్స్.. వర్షాకాలంలో ఈ జాగ్రత్తలు తప్పనిసరి..!



**మన వార్త** వర్షాకాలంలో మధుమేహ వ్యాధిగ్రస్తుల ఆరోగ్య స్థితి భిన్నంగా ఉంటుంది. తరచుగా షుగర్ లెవల్స్ నియంత్రణ కోల్పోవడం సాధారణం. కాబట్టి ఈ చిట్కాలు చాలా అవసరం. మధుమేహ వ్యాధిగ్రస్తులు తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయడం సరికాదు. ముఖ్యంగా వర్షాకాలంలో రక్తంలో చక్కెర స్థాయి హెచ్చుతగ్గులకు లోనవుతుంది. అందువల్ల ఇది ఇన్సులిన్ సెన్సిటివిటీని ప్రభావితం చేస్తుంది. రక్తంలో చక్కెర స్థాయిని మెరుగ్గా నిర్వహించడం కోసం, మధుమేహ వ్యాధిగ్రస్తులు ఎప్పటికప్పుడు క్రమం తప్పకుండా షుగర్ టెస్టులు చేయించుకుంటూ ఉండాలి. ఆహారం, జీవనశైలిలో మార్పులు చేయడంతోపాటు వైద్యుల సలహా మేరకు మందులు తీసుకోవడం చాలా అవసరం. వర్షాకాలం అయినప్పటికీ మీ శరీరాన్ని హైడ్రేట్ గా ఉంచుకోవాలని గుర్తుంచుకోండి.ఈ సీజన్ లో కూడా మీ శరీరం నీటి శాతాన్ని కోల్పోతుంది. అందువల్ల పిల్లలు, పెద్దలు కూడా తరచుగా నీళ్లు తాగడం, ఆరోగ్యకరమైన జ్యూస్‌లను తీసుకోవడం చాలా ముఖ్యం. వర్షాకాలంలోనూ భూమిలోంచి వచ్చే వేడి కారణంగా విపరీతమైన చెమట వస్తుంది. ఇది శరీరంలో నీటి శాతాన్ని తగ్గిస్తుంది. రక్తంలో చక్కెర స్థాయిని ప్రభావితం చేస్తుంది. కాబట్టి ఎక్కువ మొత్తంలో నీరు తాగడం వల్ల ఈ సమస్య నుంచి బయటపడవచ్చు. చక్కెర,తీపి పానీయాలకు దూరంగా ఉండండి. బదులుగా, హెర్బల్ టీ, మంచినీరు, ఆపై స్వయంగా తయారుచేసిన పండ్ల రసం మొదలైనవి తాగండి.వర్షాకాలంలో మనం సాధారణంగా నూనెలో వేయించిన పదార్థాలు, చక్కెర శాతం ఎక్కువగా ఉన్న ఆహారాన్ని తినడానికి ఇష్టపడతాము. కానీ మధుమేహం ఉన్నవారికి ఈ ఆహారం సరైనది కాదు. కాబట్టి సమతుల్య ఆహారం తీసుకోవడం చాలా అవసరం. తాజా పండ్లు, కూరగాయలతో సహా తృణధాన్యాలు, ప్రోటీన్, ఆరోగ్యకరమైన కొవ్వులు అధికంగా ఉండే ఆహారాన్ని తినండి. తక్కువ తీపి సూచిక కలిగిన పండ్లను తీసుకోవడం రక్తంలో చక్కెర స్థాయిలను స్థిరీకరించడంలో సహాయపడుతుంది. అలాగే, స్ట్రీట్‌ఫుడ్స్, అనారోగ్యకరమైన స్నాక్స్ వినియోగాన్ని తగ్గించండి. వీలైనంత వరకు ఇంట్లో వండిన ఆహారాన్ని తినడం వల్ల ఫుడ్ ద్వారా వచ్చే ఇన్ఫెక్షన్ల నుండి మనల్ని మనం కాపాడుకోవచ్చు. మధుమేహ వ్యాధిగ్రస్తులు తమ పాదాలను జాగ్రత్తగా చూసుకోవాలని తరచుగా చెబుతుంటారు. ఎందుకంటే రక్తంలో చక్కెర స్థాయి అదుపు తప్పితే పాదాల రంగు మారిపోతుంది. వర్షాకాలంలో నీరు నిలిచిపోవడం వల్ల ఇన్ఫెక్షన్ల వ్యాప్తి పెరుగుతుంది. కాబట్టి మధుమేహం ఉన్నవారు వీలైనంత వరకు నీళ్లలోకి వెళ్లకుండా, పాదాలను తడవకుండా ఉంచుకోవడం మంచిది. ఇందుకోసం పాదాలకు మంచి చెప్పులు లేదా బూట్లు ధరించాలి. పాదాల చర్మం ఎక్కడా గాయపడటం, చీలిపోకుండా చూసుకోవాలి. దీంతో వీలైనంత వరకు ఇన్ఫెక్షన్లను నివారించవచ్చు. పాదాలకు ఏదైనా సమస్య ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించాలి.

## జూన్ 7 నా మాదిగల జన సభను జయప్రదం చేయండి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూన్ 7 (మనువార్ధ ప్రతినిధి పాలుగున)**

భద్రాద్రికొత్తగూడెం జిల్లా కేంద్రంలోని మేదర్ బస్తీలో మాదిగ జే.ఏ.సి. జిల్లా అధ్యక్షులు గద్దల.రమేష్ తో కలిసి మాదిగ జే.ఏ.సి.రాష్ట్ర జనరల్ సెక్రటరీ మోదుగు.జోగారావు ముఖ్యనాయకుల సమావేశంలో మాట్లాడుతూ మాదిగ జే.ఏ.సి.వ్యవస్థాపకులు పిడమర్తి.రవి నాయకత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా జూన్ 7 నుంచి మాదిగలకు 12% రిజర్వేషన్ సాధనే లక్ష్యంగా జరుగుతున్న మాదిగల జనసభను జయప్రదం చేయాలని కోరారు.డా.పిడమర్తి.రవి, భద్రాద్రి కొత్తగూడెం పాల్వంచ మండల కేంద్రంలో జూన్ 7న ముఖ్య అధితి విచ్చేయుచున్న మాదిగల జనసభకు జిల్లాలోని మాదిగలు,మాదిగ జే.ఏ.సి.నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని నాయకులను కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు అనిల్,కిషోర్,నరసింహారావు,గోపాల్,పెద్దయ్య,మహేష్,కుమార్ తదితరులు పాల్గొన్నారులి

## యాక్సిడెంట్ తో మంచాన పడ్డ యువకుడు



**–ఆపన్న హస్తం కోసం ఎదురుచూపు**
**–తోటి మిత్రులు ఆర్థిక సహాయం**

**చందుర్తి మండల్, జూన్ 06 (మన వార్త ప్రతినిధి ముఖేష్):**

రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం మల్యాల గ్రామానికి చెందిన ఎల్లా రమేష్ గత 15 రోజుల కింద కారు ఢీ కొట్టడంతో యాక్సిడెంట్ కి గురి కావడం జరిగింది వారి ఆర్థిక పరిస్థితి అంతంతా మాత్రమే యాక్సిడెంట్లో తన కాలు చేతు రెండు విరగడం జరిగింది ఇప్పుడు లేచి పనిచేసే స్థితిలో లేక పోవడంతో దాతల సహాయం కోసం ఎదురు చూస్తున్న తరుణంలో ఇట్టి విషయాన్ని తెలుసుకున్న రమేష్ తో కలిసి చదువుకున్న పదో తరగతి మిత్రులు 17వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు ఈ స్థితిలో ఉన్న ఆ కుటుంబాన్ని ఆర్థిక సహాయం చేసి మనోధైర్యాన్ని కలిగించాలని కోరారు అర్థిక సహాయం చేయాలని ఎల్ల రమేష్ 7330920523 కుటుంబీకులు కోరారు

## మాజీ ఎమ్మెల్యే ఆరేపెల్లి మోహన్ జన్మదిన వేడుకలు



**శంకరపట్నం,జూన్06(మన వార్త ప్రతినిధి)**

శంకరపట్నం మండల కేంద్రంలో గురువారం అంబేద్కర్ విగ్రహం వద్ద మానకొండూరు మాజీ ఎమ్మెల్యే ఆరేపెల్లి మోహన్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కనకం కుమార్, కనకం రాజయ్య, మాజీ సర్పంచ్ కనకం సూరయ్య, నెలవేణి బుచ్చయ్య,శనిగరపు ఐలయ్య, ఓదెల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కి ఓటు వేసిన ప్రతిఒక్కరికీ కృతజ్ఞతలు..



**–మొలుగూరి సదయ్య.**

**జమ్మికుంట, జూన్ 06( మన వార్త ప్రతినిధి)**

ఇటీవల జరిగిన సాధారణ పార్లమెంట్ ఎన్నికల్లో హుజురాబాద్ అసెంబ్లీ పరిధిలో కాంగ్రెస్ కు ఓటేసిన ప్రతి ఓటర్ కు జమ్మికుంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మొలుగూరి సదయ్య కృతజ్ఞత తెలిపారు. సోషల్ మీడియాలో జరుగుతున్న చర్చా కార్యక్రమాలపై ఆయన మాట్లాడుతూ టిఆర్ఎస్ ఎమ్మెల్యే అనుచరులు కొందరు కాంగ్రెస్ పార్టీ పైన, కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ప్రణవ్ బాబు పైన అవాకులు చేవాకులు మాట్లాడుతున్నారు వాటిని ఖండిస్తూ మని అన్నారు. టిఆర్ఎస్ ఎమ్మెల్యే అనుచరులు కాంగ్రెస్ పార్టీ పైన గాని కాంగ్రెస్ ఇంచార్జి పైన గాని అసత్య ఆరోపణలు మరియు వ్యక్తిగత దూషణలకు చేస్తే చట్టపరమైన తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## మొదలైన బడిబాట కార్యక్రమం



**గంభీరావుపేట, జూన్ 6(మన వార్త ప్రతినిధి)**

జడ్పీహెచ్ఎస్ పాఠశాల లింగన్నపేట మండలం గంభీరావుపేటలో బడిబాట కార్యక్రమం ప్రారంభమైంది. స్థానిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు మండల నోడల్ అధికారి సంటి గంగారం ఆధ్వర్యంలో ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లింగన్నపేట బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలోనే ఉచిత పాఠ్యపుస్తకాలు, ఉచిత దుస్తులు, మధ్యాహ్న భోజనంతో పాటు నాణ్యమైన విద్య అందుతుందని తల్లిదండ్రులు తమ పిల్లలను చేర్పించి విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు తోడ్పడాలని నోడల్ అధికారి గంగారాం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు అంగన్వాడి టీచర్లు కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం...

**–యువత క్రీడల్లో రాణించాలి..**
**–చందుర్తి జడ్పీటీసీ నాగం కుమార్**



**చందుర్తి మండల్, జూన్ 06 (మన వార్త ప్రతినిధి ముఖేష్):**

క్రీడలతో మానసిక ఉల్లాసం పెంపొందుతుందని, యువత క్రీడల్లో రాణించాలని జడ్పీటీసీ నాగం కుమార్ గారు అన్నారు. గురువారం చందుర్తి మండలం లోని మర్రిగడ్డ గ్రామంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సంతపురి బాలు నిర్వహిస్తున్న అది శ్రీనన్న వాలీబాల్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారులు క్రీడల్లో రాణించి మండల స్థాయి, జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందాలన్నారు. యువత చెడు అలవాటులకు బానిస కాకుండా, క్రీడల్లో రాణించాలని, క్రీడలతో మానసిక ఉల్లాసంతో పెంపొందుతుందన్నారు. అనంతరం గెలుపొందిన చేతుల మీదుగా విన్నర్ ప్రైజ్ మనీ గా 5వేల రూపాయలు ప్రైజ్ మనీ మరియు కప్ ను అందజేశారు. రన్నరప్ గా నిలిచిన మర్రిగడ్డ జట్టుకు 2500రూపాయల ప్రైజ్ మనీ మరియు కప్ ను అందజేశారు. రెండు రోజుల నుండి జరుగుతున్న ఈ టోర్నమెంట్లో 11 జట్లు పాల్గొనగా విజేతగా మల్యాల జట్టు, రన్నరప్ గా మర్రిగడ్డ జట్టు నిలిచిందని టోర్నమెంట్ నిర్వాహకులు తెలిపారు

## లేబర్ కార్డు ఉన్నవారికి సిఎస్సి హెల్త్ కేర్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



**గంభీరావుపేట, జూన్ 6(మన వార్త ప్రతినిధి)**

గంభీరావుపేట మండల కేంద్రంలో గురువారం రోజున మేజర్ గ్రామపంచాయతీలో తెలంగాణ భవన మరియు ఇతర నిర్మాణ కార్మిక సంక్షేమ మండలి ఐసీసీ మరియు సి ఎస్ సి హెల్త్ కేర్ వారి ఆధ్వర్యంలోలేబర్ కార్డు కలిగి ఉన్న వారికి ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు,ఈ క్యాంపు నందు 100 కి పైగా రకాల పరీక్షలు చేయించుకోవచ్చని షుగర్ (హెచ్ బి ఏ 1 సి )థైరాయిడ్,విటమిన్ %ణ%, ఊపిరితిత్తులు,కిడ్నీ,లివర్ గుండె, బ్లడ్ గ్రూపింగ్, ,క్యాన్సర్,ఎలర్జీ సంబందిత సమస్యలకు లేబర్ కార్డు ఉన్న కార్మికులు వైద్య పరీక్షలు చేయించుకున్నారు,. ఈ కార్యక్రమంలో హెల్త్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ శ్రీనివాస్, క్యాంప్ కోఆర్డినేటర్మహేష్,ఫలేబోటోమెస్ట్. కిషన్. రేఖ, తో పటు మాజీ సర్పంచ్ అక్క పెల్లి బాలయ్య, అమలి కార్మిక నాయకులు పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు.

## ఉయ్యాల.. జంపాల... లాగా విద్యుత్ తీగలు



**చందుర్తి మండల్, జూన్ 06 (మన వార్త ప్రతినిధి ముఖేష్):**

విద్యుత్ ను సరఫరా చేసే తీగలు గాలి వస్తే ఉయ్యాలో జంపాలో లాగా ఊగుతూ ఉంటే ఇంటి యజమాని గుండె గుభేల్ మంటుంది. చందుర్తి మండలం మల్యాల గ్రామంలోని అల్లం రాయమల్లు ఇంటి ముందున్న విద్యుత్ తీగలు నిలబెడితే తాకేలా వేలాడుతున్నాయి. గాలి పెట్టినట్టయితే ఇంటికి తగులుతున్నాయని స్తంభం వేయకుండా కట్టే మాత్రం పెట్టి వదిలేసారు అన్నారు విద్యుత్ తీగలతో ఇబ్బందులతో తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు ఎన్నిసార్లు అధికారులకు చెప్పిన పట్టించుకోవడంలేదని నెల నెలా విద్యుత్తు బిల్లులను వసూలు చేయడంపై అధికారులు చూపుతున్న శ్రద్ధ ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ తీగలను సరి చేయడంలో లేదు. విద్యుత్తు తీగలను సరి చేసి ప్రమాదాలు జరుగకుండా చూడాలి. తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు

## నిరుపేద విద్యార్థికి ఉదయ్ నందన్ రెడ్డి ఆర్థిక సాయం...



**వీణవంక జూన్ 06 (మన వార్త ప్రతినిధి) :**

మెడికల్ విద్యార్థికి పాడి ఉదయ్ నందన్ రెడ్డి ఆర్థిక సహాయాన్ని అందించారు.పెద్దపెల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండలం మీర్జంపేట్ గ్రామానికి చెందిన తడిగొప్పుల తిరుపతికి చిన్నతనంలోనే పోలియో వచ్చి ఎడమ చేయి పడిపోయింది. ఆయనకు భార్య సుజాత ఇద్దరు కూతుళ్లు ఆశ్రిత, ఇందు ఉన్నారు. వీరిది రెక్కాడితే గానీ డొక్కాడని కుటుంబం ఆశ్రిత మొత్తం ప్రభుత్వ స్థలలోనే చదువుకుంది. ఇంటర్మీడియట్ వరకు చదువుకుంది వారి కుటుంబ ఆర్థిక పరిస్థితులను చూసి ఎలాగైనా డాక్టర్ కావాలని పట్టుదలతో కష్టపడి చదివి 2022లో నీట్ లో మంచి ర్యాంక్ సాధించి మంచిర్యాల ప్రభుత్వ మెడికల్ కళాశాల లో సీటు సాధించింది. తన డాక్టర్ చదువు ఎలాగైనా కొనసాగించాలనె ఉద్దేశంతో పాడి ఉదయ్ నందన్ రెడ్డి ని కలిసి తన తండ్రి పరిస్థితిని, కుటుంబ ఆర్థిక పరిస్థితిని వివరించింది. వెంటనే స్పందించిన పాడి ఉదయ్ నందన్ రెడ్డి డాక్టర్ చదువు పూర్తయ్యే వరకు 5 సంవత్సరాలు వరకు నీకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎంబిబిఎస్ రెండవ సంవత్సరం ఖర్చుల కొరకు వీణవంక గ్రామంలోని తమ సిబ్బందితో 25 వేల రూపాయలను అందజేశారు.ఈ సందర్భంగా ఆశ్రిత మాట్లాడుతూపాడి ఉదయ్ నందన్ రెడ్డి ని ఆదర్శంగా తీసుకొని తాను కూడా ఉన్నత శిఖరాలను చేరుకొని, సమాజ సేవ చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో వెన్నంపల్లి నారాయణ, మంతెన శ్రీధర్,సమిడ్ల ప్రకాష్,దసారపు లోకేష్,ఖాళ్లపెల్లి కుమారస్వామి, నాని, తోట్ల రాకేష్, బూర్గుల కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మహమ్మద్ రఫీక్ జన్మదిన వేడుకలు



**వేములవాడ జూన్ 06 ( మన వార్త ప్రతినిధి )**

టియుడబ్ల్యూ హెచ్ 143 వేములవాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మొహమ్మద్ రఫీక్ జన్మదిన వేడుకలను గురువారం జర్నలిస్టులు ఘనంగా నిర్వహించారు.ఈ సంధర్భంగా పట్టణంలోని ప్రెస్ క్లబ్ కార్యాలయంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.అనంతరం రఫిక్ ను శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఆయన నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా భగవంతుణ్ణి కోరుకున్నారు.తన జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించిన జర్నలిస్టులందరికీ రఫిక్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.తమ సంస్థ బలోపేతానికి కృషి చేస్తూనే జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి నిబద్ధతతో పని చేస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు సయ్యద్ లాయక్ పాషా, ప్రెస్ క్లబ్ వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సయ్య, సీనియర్ జర్నలిస్ట్ మొకాళ్ళా ఎల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి జితేందర్ రావు, ఉపాధ్యక్షులు సయ్యద్ అలీ, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ,శ్రీహరి, మాజీ అధ్యక్షుడు ఎంరెడ్డి కనక రెడ్డి,ప్రచార కార్యదర్శి షేక్ రియాజ్, బండి శ్రీకాంత్,రజనీకాంత్, రాజేందర్, వెంకటేష్, శ్రీకాంత్, నుగురి ప్రశాంత్,గంగాధర్, బండి హరీష్, జగన్, దీపక్, కోడం గంగాధర్,పోగుల వేణు , పాల్గొన్నారు.

# సరిహద్దులను అధిగమించేది భావోద్వేగాలే!



**మన వార్త** 'భిన్నమైన పాత్రలు చేస్తేనే ప్రేక్షకులకు చేరువవుతామనేది నా అభిప్రాయం' అని అంటోంది బాలీవుడ్ యువ కథానాయిక అలియా భట్. ఇటీవల 'మెట్ గాలా'లో మెరిసిన ఈ తార గతేడాది 'హార్ట్ ఆఫ్ స్టోన్'తో హాలీవుడ్‌లో అడుగుపెట్టిన సంగతి తెలిసిందే.బాలీవుడ్‌లో అగ్రతారగా రాణిస్తూ..హాలీవుడ్ చిత్రంలో భాగమవడానికి కారణం కథలో ఉన్న భావోద్వేగమని అలియా తాజాగా ఓ ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చింది. 'అన్ని భాషల సినిమాలు చూస్తాను. భాషపై దృష్టి పెట్టకుండా భావోద్వేగాలకు మాత్రమే కనెక్ట్ అవుతా. నేను 'హార్ట్ ఆఫ్ స్టోన్' సినిమా చేయడానికి కూడా కారణం అదే.కథ నచ్చింది. పాత్ర మెప్పించింది. సరిహద్దులను అధిగమించేది కథనంలోని భావోద్వేగాలు మాత్రమే. అందుకే హాలీవుడ్‌లో అవకాశం వస్తే నటించా' అని అంది. 'తొలినాళ్ల నుంచి వైవిధ్యమైన పాత్రలు చేసే అవకాశం రావడం అదృష్టం నా. నేనేదైనా పాత్ర చేస్తున్నానంటే ఆ పాత్రలో మునిగిపోతాను. భిన్నమైన పాత్రలు చేస్తేనే ప్రేక్షకులకు చేరువవుతామనేది నా అభిప్రాయం. అలాంటి పాత్రలు కలిగే సినిమాలు చేయగలనా అని నాకు నేను సవాలు చేసుకుంటా' అని ముగించింది. ప్రస్తుతం 'జిగ్రా' సినిమాతో బిజీగా ఉంది అలియా.

# సౌండ్ డిజైన్ అద్భుతం



**మన వార్త** హీరో సుధీర్ బాబు మోస్ట్ ఎవైటెడ్ మూవీ 'హరోం హర'. శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర సినిమాస్ బ్యానర్పై సుమంత్ జి నాయుడు నిర్మించిన ఈ ఇంటెన్స్ యాక్షన్ థ్రిల్లర్కి 'సెహరి' ఫేమ్ జ్ఞానసాగర్ ద్వారక దర్శకత్వం వహించారు.ఈనెల 14న ఈ సినిమా గ్రాండ్గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో మ్యూజిక్ డైరెక్టర్ చేతన్ భరద్వాజ్ మీడియాతో ఈ సినిమా గురించి పలు విశేషాలను షేర్ చేసుకున్నారు. ఇన్ని రోజులు చేసిన మూవీస్లో ఇలాంటి కైండ్ అఫ్ కలర్ రాలేదు. ఆర్ఎక్స్ 100లో కూడా రా రస్టిక్ కలర్ ఉంటుంది. అయితే ఇంత హార్డ్ కోర్ యాక్షన్ డ్రివెన్ ఉన్న మూవీ చేయడం ఇదే ఫస్ట్ టైం. ఇదే నా స్ట్రెంత్. ఇందులో యాక్షన్తో పాటు కోర్ ఎమోషన్స్ ఉంటాయి. ఎమోషనల్ మ్యూజిక్ చేయడానికి కూడా స్కోప్ దొరికింది.మంచి విజువల్ ఎక్స్పీరియన్స్ ఇచ్చే చాలా పెక్యులర్ జోనర్ ఇది. సౌండ్ పంచ్ ఆడియన్స్కి మంచి థియేట్రికల్ ఎక్స్పీరియన్స్ ఇస్తుంది. చాలా గూస్బంప్స్ మూమెంట్స్ ఉన్నాయి. 1989లో జరిగే కథ ఇది.ఇప్పుడున్న యూత్కు అప్పుడున్న ఓ జీవితాన్ని ప్రజెంట్ చేస్తున్నారు డైరెక్టర్. ఆ రెట్రో కల్చర్ని ఇన్కార్పరేట్ చేస్తూ మ్యాసీ అటెంప్ట్ ఇందులో చేశాం. డెఫినెట్లీ ఇది రఫ్ జాబ్. అయితే నాకు మొదటి నుంచి ఛాలెంజస్ ఇష్టం.దీన్ని కూడా ఒక ఛాలెంజ్ తీసుకొని చేశాను. నాకు రెట్రో జోనర్ ఇష్టం. ఆడియన్స్ థియేటర్స్లో చాలా ఎంజారు చేశారు. సినిమా మేము అనుకున్నట్లు వచ్చింది. సుధీర్ బాబు, డైరెక్టర్, అందరూ చాలా హ్యాపీగా ఉన్నారు. ఇందులో విజువల్స్ చాలా గ్రాండ్గా ఉంటాయి. విజువల్కి తగ్గట్టే మ్యూజిక్ కూడా చాలా గ్రాండియర్గా చేశాం. సౌండ్ డిజైన్ అద్భుతంగా ఉంటుంది. కొత్తగా మ్యాసీవ్గా చేయాలని ముందే డిసైడ్ అయ్యాం. సౌత్ ఇండియన్ నాటు కల్చర్ని స్టయిలీష్ డ్రివెన్గా పట్టుకెళ్ళడం ఛాలెంజింగ్గాఅనిపించింది. ఇప్పటి వరకూ విడుదలైన పాటలకు మంచి రెస్పాన్స్ వచ్చింది. నెక్స్ట్ రాబోతున్న సాంగ్స్ ఎమోషన్స్తో లింక్ అప్ అయ్యే సాంగ్స్.

# పాకిస్తాన్ కు టీ 20 ప్రపంచకప్‌లో షాక్...




**మన వార్త** టీ 20 ప్రపంచకప్‌లో తొలి సంచలనం. అనిశ్చితికి మారుపేరైన పాకిస్థాన్‌కు పసికూన అమెరికా షాకిచ్చింది. కెంజిగె, నేత్రావల్కర్‌ల సూపర్ బౌలింగ్‌తో పాక్‌ను కట్టడి చేసిన యుఎస్..మొనాంక్ పటేల్, ఆరోన్ జోన్స్‌ల అదిరే బ్యాటింగ్‌తో స్కోరును సమం చేసి పోరును సూపర్ ఓవర్‌కు తీసుకెళ్లింది. సూపర్ ఓవర్లో సూపర్‌గా ఆడి విజయాన్నందుకుంది. డల్లాస్: టీ20 ప్రపంచకప్‌లో అమెరికా అదరగొట్టింది. స్ఫూర్తిదాయక ప్రదర్శన చేసిన ఆ జట్టు.. గురువారం సూపర్ ఓవర్‌కు దారితీసిన గ్రూప్-ఎ మ్యాచ్‌లో మాజీ ఛాంపియన్ పాకిస్థాన్‌పై సంచలన విజయం సాధించింది. మొదట అమెరికా బౌలర్లు పాకిస్థాన్‌ను కట్టడి చేశారు. కెంజిగె (3/30), సౌరభ్ నేత్రావల్కర్ (2/18) విజృంభించడంతో పాక్ 7 వికెట్లకు 159 పరుగులే చేయగలిగింది. బాబర్ అజామ్ (44బీ 43 బంతుల్లో 3ఐ4, 2ఐ6), షాదాబ్ ఖాన్ (40బీ 25 బంతుల్లో 1ఐ4, 3ఐ6) రాణించారు. ఛేదనలో అమెరికా 3 వికెట్లకు సరిగ్గా 159 పరుగులే చేసింది. మొనాంక్ పటేల్ (50బీ 38 బంతుల్లో 7ఐ4, 1ఐ6), ఆరోన్ జోన్స్ (36 నాటౌట్‌బీ 26 బంతుల్లో 2ఐ4, 2ఐ6), ఆంద్రీస్ గౌస్ (35బీ 26 బంతుల్లో 5ఐ4, 1ఐ6) సత్తా చాటారు. స్కోర్లు సమం కావడంతో సూపర్ ఓవర్ తప్పలేదు. సూపర్ ఓవర్లో మొదట అమెరికా 18 పరుగులు చేయగా.. పాకిస్థాన్ 13 మాత్రమే చేసి పరాజయంపాలైంది.కూనపై రెచ్చిపోతుందనుకున్న పాకిస్థాన్ బ్యాటుతో తడబడింది. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన ఆ జట్టు ఇన్నింగ్స్ చాలా పేలవంగా మొదలైంది. ఆ జట్టు 5 ఓవర్లలో 27 పరుగులకే 3 వికెట్లు కోల్పోయి చిక్కుల్లో పడింది. ఓపెనర్ రిజ్వాన్ (9)ను ఔట్ చేయడం ద్వారా పాక్ పతనాన్ని నేత్రావల్కర్ మొదలెట్టగా.. ఉస్మాన్ ఖాన్ (3)ను కెంజిగె ఔట్ చేశాడు. ఫకర్ జమాన్ (11)ను అలీ పెవిలియన్ చేర్చాడు. ఆ దశలో షాదాబ్ ఖాన్‌తో కలిసి కెప్టెన్ బాబర్ అజామ్ పాకిస్థాన్‌ను ఆదుకున్నాడు. భాగస్వామ్యం మొదట్లో పరుగుల కోసంబ్యాటర్లిద్దరూ చాలా కష్టపడ్డారు. ఎదుర్కొన్న తొలి 23 బంతుల్లో బాబర్ 9 పరుగులు మాత్రమే చేశాడు. 9 ఓవర్లకు స్కోరు 46/3. అయితే క్రమంగా జోరందుకున్న షాదాబ్, బాబర్ సిక్స్‌లు, ఫోర్లు కొట్టడం మొదలెట్టడంతో స్కోరు వేగం పెరిగింది. 10 నుంచి 12 ఓవర్ల మధ్య పాక్‌కు 37 పరుగులొచ్చాయి. కానీ షాదాబ్‌ను ఔట్ చేయడం ద్వారా 72 పరుగుల భాగస్వామ్యాన్ని విడదీసిన కెంజిగె.. తర్వాతి బంతికే అజామ్ ఖాన్‌ను ఔట్ చేసి పాక్‌కు షాకిచ్చాడు. ఓ ఫోర్, సిక్స్‌తో జోరు కొనసాగించే ప్రయత్నం చేసిన బాబర్‌ను 16వ ఓవర్లో జస్‌దీప్ వెనక్కి పంపాడు. ఇఫ్తికార్ (18) కొన్ని చక్కని షాట్లు ఆడినా.. ఎక్కువసేపు నిలవలేకపోయాడు. షహీన్ అఫ్రిది (23 నాటౌట్) పుణ్యమా అని ఆఖరి మూడు ఓవర్లలో పాక్ 27 పరుగులు రాబట్టగలిగింది.**సూపర్ ఓవరిలా..:** పాకిస్థాన్ పేలవ ఫీల్డింగ్, బౌలింగ్ కారణంగా సూపర్ ఓవర్లో తొలుత అమెరికా 18 పరుగులు రాబట్టింది. తొలి బంతికి ఫోర్ కొట్టిన ఆరోన్ జోన్స్ ఈ ఓవర్లో 11 పరుగులు చేయగా.. మూడు బంతులను వైడ్‌గా వేసిన ఆమిర్ మొత్తం ఎక్స్‌ట్రాల రూపంలో ఏడు పరుగులిచ్చాడు. 19 పరుగుల లక్ష్యంతో బరిలో దిగిన పాకిస్థాన్ ఒక వికెట్ కోల్పోయి 13 పరుగులే చేసింది. నేత్రావల్కర్ బౌలింగ్‌లో తొలి బంతిని డాట్ ఆడిన ఇఫ్తికార్ రెండో బంతికి ఫోర్ కొట్టాడు. ఓ వైడ్ వేసిన నేత్రావల్కర్.. మూడో బంతికి ఇఫ్తికార్‌ను ఔట్ చేశాడు. ఆ తర్వాతి 3 బంతుల్లో నేత్రావల్కర్ 8 పరుగులే ఇచ్చి అమెరికాను ఆనందంలో ముంచెత్తాడు.పాకిస్థాన్: 159/7 (బాబర్ అజామ్ 44, షాదాబ్ ఖాన్ 40, షహీన్‌షా అఫ్రిది 23 నాటౌట్‌బీ కెంజిగె 3/30, సౌరభ్ నేత్రావల్కర్ 2/18)బీ అమెరికా: 159/3 (మొనాంక్ పటేల్ 50, ఆంద్రీస్ గౌస్ 35, అరోన్ జోన్స్ 36 నాటౌట్, నితీశ్ 14 నాటౌట్) ఈ పరిస్థితిని చూస్తే రానున్న మ్యాచ్లు రసవత్తరంగా సాగే అవకాశాలు ఉన్నాయి.

# పవన్ ఫ్యాన్స్‌కు గుడ్ న్యూస్..



పవన్ కళ్యాణ్ తనయుడు అకీరా నందన్ తెరంగేట్రంపై ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఇటీవలే 20వ ఏట అడుగుపెట్టిన ఈ కుర్రాడు మరో ఏడాది, రెండేళ్లలో చిత్ర పరిశ్రమలోకి అడుగుపెడతాడని పలువురు భావిస్తున్నారు.తన తండ్రి రాజకీయ విజయం కోసం వేడుకల్లో పాల్గొన్న తర్వాత వెలుగులోకి వచ్చిన ఆయన మీడియాకు పోజులివ్వడం ఆనందంగా ఉంది. పవన్ కళ్యాణ్ నలుగురు సంతానంలో పెద్దవాడైన అకీరా నందన్ ఇంకా నటనపై ఆసక్తి చూపలేదని కూడా టాక్ వినిపిస్తోంది. పవన్ కళ్యాణ్ తన రాజకీయ జీవితానికి ఎక్కువ సమయం కేటాయించాలని యోచిస్తున్న నేపథ్యంలో, అకీరా త్వరలోనే చిత్ర పరిశ్రమలోకి ప్రవేశించాల్సిన అవసరం ఉంది. ఇందులో భాగంగా- జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. కొద్దిసేపటి కిందటే ఆయన గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్నారు. ఆ సమయంలో ఆయన వెంట భార్య అన్నా లెజినోవా, తనయుడు అకీరా నందన్ ఉన్నారు. విజయవాడ, గన్నవరం నియోజకవర్గాలకు చెందిన కొందరు టీడీపీ-జనసేన-బీజేపీ నాయకులు ఆయనను కలిశారు. అభినందనలు తెలిపారు

# 'మనమే' రన్ టైమ్ లాక్..!



**మన వార్త** టాలీవుడ్ యువ నటుడు శర్వానంద్ కొంత కాలం క్రితం ఒకే ఒక జీవితం అనే సినిమా తో ప్రేక్షకులను పలకరించి మంచి విజయాన్ని అందుకున్నాడు . ఈ మూవీ కంటే ముందు వరస అపజాయలను ఎదుర్కొన్న శర్వానంద్ ఈ సినిమా విజయంతో మళ్ళీ ఫామ్ లోకి వచ్చాడు .ఇక పోతే తాజాగా ఈ నటుడు మనమే అనే సినిమాలో హీరో గా నటించాడు . ఈ మూవీ లో కృతి శెట్టి హీరోయిన్ గా నటించింది . ఈ మూవీ జూన్ 7 వ తేదీన థియేటర్ లలో విడుదల కానుంది. ఈ సినిమా విడుదల తేదీ దగ్గర నేపథ్యం లో ఈ మూవీ బృందం వారు ఈ సినిమాకు సంబంధించిన అన్ని పనులను చక చకా పూర్తి చేస్తూ వస్తున్నారు . అందులో భాగంగా తాజాగా ఈ మూవీ బృందం వారు ఈ సినిమాకు సంబంధించిన సెన్సార్ కార్యక్రమాలను పూర్తి చేశారు. ఈ మూవీ కి సెన్సార్ బోర్డు నుండి యు / ఏ సర్టిఫికెట్ లభించింది . ఈ విషయాన్ని మేకర్స్ అధికారికంగా ప్రకటిస్తూ ఓ పోస్టర్ ను కూడా విడుదల చేశారు. ఇకపోతే తాజాగా ఈ సినిమాకు సంబంధించిన రన్ టైమ్ ను కూడా మేకర్స్ లాక్ చేశారు. ఇక ప్రస్తుతం అందుతున్న సమాచారం ప్రకారం ఈ మూవీ ని 2 గంటల 35 నిమిషాల నిడివి తో ప్రేక్షకుల ముందుకు తీసుకు రాబోతున్నట్లు తెలుస్తోంది. ఇలా పర్వాలేదు అనే స్థాయి రంగ్ టైమ్ తో ఈ మూవీ ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇక ప్రస్తుతానికి ఈ సినిమాపై మంచి అంచనాలు జనాల్లో ఉన్నాయి. మరి ఈ మూవీ జనాల అంచనాలను అందుకుంటుందో లేదో తెలియాలి అంటే మరికొన్ని రోజులు వేచి చూడాల్సిందే.

# పాక్‌తో హై ఓల్టేజ్ మ్యాచ్..




**మన వార్త** టీ20 ప్రపంచకప్‌లో భారత్ శుభారంభం చేసింది. ఐర్లాండ్‌తో జరిగిన మ్యాచ్ లో 8 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన కెప్టెన్ రోహిత్ శర్మ బ్యాటింగ్ ఎంచుకున్నాడు.రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి ఓపెనర్లు గా బరిలోకి దిగారు. ప్లేయింగ్ 11లో యశస్వి జైస్వాల్, సంజూ శాంసన్‌లకు చోటు దక్కలేదు. కాబట్టి తర్వాతి మ్యాచ్‌లో కూడా ఇదే తరహా ప్లే 11 ఉంటుందనడంలో సందేహం లేదు. ఎందుకంటే భారత్ తదుపరి రెండు మ్యాచ్‌లు ఈ మైదానంలోనే జరగనున్నాయి. కాబట్టి కెప్టెన్ రోహిత్ శర్మ, హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్ 11 మంది ఆటగాళ్లను జాగ్రత్తగా ఎంపిక చేశారనడంలో సందేహం లేదు. భారత్ ప్లేయింగ్ ఎలెవన్ ఆల్‌రౌండర్లతో నిండినట్లు కనిపిస్తోంది. కఠిన సమయాల్లో నూ బౌలింగ్, బ్యాటింగ్ చేయగల సామర్థ్యం ఈ ఆటగాళ్లకు ఉంది. యశస్వి జైస్వాల్, సంజూ శాంసన్ ఇద్దరూ బౌలింగ్ చేయడం లేదు. అందుకే వీరిని ప్లేయింగ్ ఎలెవన్ నుంచి తప్పించినట్లు తెలుస్తోంది. బ్యాటింగ్ భారం మొత్తం కెప్టెన్ రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, రిషబ్ పంత్, సూర్యకుమార్ భుజాలపై ఉంటుంది. శివమ్ దూబే, హార్దిక్ పాండ్యా, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్ ఆల్ రౌండర్ల పాత్రలో కనిపించనున్నారు. ఇక బౌలింగ్ విషయానికి జస్ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్, మహ్మద్ సిరాజ్ కీలకం కానున్నారు. కాబట్టి ఈ జట్టు తదుపరి మ్యాచ్‌ల్లోనూ కొనసాగుతుందనడంలో సందేహం లేదు. భారత్ తదుపరి మ్యాచ్ ఇదే మైదానంలో పాకిస్థాన్‌తో జరగనుంది. ఆదివారం ( జూన్ 9న) ఈ మ్యాచ్ జరగనుంది. ఆ మ్యాచ్‌లోనూ రోహిత్ శర్మ ఇదే ప్లేయింగ్ ఎలెవన్ తో బరిలోకి దిగుతాడని క్రీడాభిమానులు అంటున్నారు. అంటే కుల్దీప్ యాదవ్, సంజూ శాంసన్, యశస్వి జైస్వాల్, యుజ్వేంద్ర చాహల్ మరోసారి రిజర్వ్ బెంచ్ కే పరిమితమవుతారని తెలుస్తోంది.